


# కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )

శనివారం 22, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# కాస్కో కేసీఆర్

- ఖమ్మం నుంచే నీ ప్రభుత్వ పతనం మొదలు
- ఉమ్మడి జిల్లాలో 10కి 10 స్థానాల్లో కాంగ్రెస్‌దే గెలుపు..
- రాష్ట్రంలో అధికారం సాధించి సోనియమ్మకు బహుమతిగా ఇస్తాం
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- వైరా నియోజకవర్గంలో వివిధ పార్టీల నుంచి భారీ చేరికలు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే సీఎం కేసీఆర్ పతనం మొదలవుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపడానికి కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు సిద్ధంగా ఉన్నారని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. వైరాలోని వాసవీ మిగతా 2లో..


## మణిపూర్ ఘటనపై గర్జించిన కాంగ్రెస్

- మోడీ పాలనలో మహిళలకు రక్షణేది ?
- మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలి
- మహిళల అర్ధ నగ్న ర్యాలీపై మోడీ మౌనం
- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య
- సభ్య సమాజం తల దించుకునేలా బిజెపి విధానాలు
- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్
- జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టి బొమ్మ దహనం

2 లో

## తూర్పున వెలసిన సిందూరం

### కోదాడ బరిలో గుజ్జ యుగంధర్ రావు?



- అందరి వాడూ.. అజాతశత్రువుగా గుర్తింపు
- మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌తో సన్నిహిత సంబంధాలు
- సీఎం కేసీఆర్, కేటీఆర్ పరిశీలనలో యుగంధర్ పేరు..?
- అవకాశమిస్తే బీఆర్ఎస్ సైనికునిగా సేవచేస్తానంటున్న యువ పారిశ్రామిక వేత్త

3,4,5వ పేజీలో..




# కాసో్క కేసీఆర్



(మొదటిపేజీ తరువాయి..)

కళ్యాణ మండపంలో డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ అధ్యక్షతన వైరా నియోజకవర్గం లోని ఐదు మండలాలకు చెందిన బీఆర్ఎస్ సహా ఇతర పార్టీల నాయకులు అనేక మంది పొంగులేటి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కండువాలను కప్పి పొంగులేటి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులు అవాకులు, చవాకులు పేలుతున్నారని ఇదంతా పచ్చి అబద్ధం అన్నారు. కాంగ్రెస్ లో వర్గాలు లేవని తామంతా ఐక్యంగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించేందుకు కంకణం కట్టుకోని కుర్చున్నామన్నారు. కోట్లు ఖర్చుపెట్టినా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తే సీఎం పీఠాన్ని అధిరోహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, నియోజకవర్గ నాయకులు మాలోతు రాందాస్ నాయక్, బాణోత్ విజయ బాయి, వైరా మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్, శీలం వెంకట నర్సిరెడ్డి, లేళ్ల వెంకట రెడ్డి, గుమ్మా రోశయ్య, దాసరి డానియేల్, వడ్డే నారాయణ రావు, బొడ్డు కృష్ణయ్య, గోసు మధు, సీతారాములు, మిట్టపల్లి నాగి, పణితి సైదులు, ఇమ్మడి తిరుపతి రావు, కోసూరి శ్రీను, స్రవంతి, పరికపల్లి శ్రీను, తూము వెంకటేశ్వర్లు, ఇటికల మురళి తదితరులున్నారు.

# మణిపూర్ ఘటనపై గర్జించిన కాంగ్రెస్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

బిజెపి ప్రభుత్వ హయాంలో మహిళలకు రక్షణ కరువైందని మణిపూర్ సంఘటన ఇందుకు నిదర్శనమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య విమర్శించారు. మణిపూర్ లో జరిగిన సంఘటనకు నిరసనగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనం వద్ద మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మణిపూర్‌లో ఇద్దరు మహిళలను అర్ధ నగ్నంగా ఊరేగించి వారిపై అత్యాచారం చేసిన సంఘటన యావత్తు దేశాన్ని కలిచి వేసిందని కానీ మోడీ మాత్రం కనికరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో రోజులుగా జరుగుతున్న అల్లర్లను కేంద్ర ప్రభుత్వం అదుపు చేసి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేది కాదని మోడీ ప్రభుత్వ చేతకానితనానికి ఈ ఘటన నిలువుటద్దం అని హితవు పలికారు. మణిపూర్ లో పర్యటించిన కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా ఇంపాల్లో చర్చి భవనాలను తగల బెట్టినా తప్పు బట్టకపోవడం పట్ల ఈ అల్లర్లకు బిజెపి యే ఉసిగొల్పిందనేది స్పష్టం అవుతుందని అన్నారు. వెంటనే మణిపూర్ ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ..బిజెపి విధానాలు సభ్య సమాజం తల దించుకునే విధంగా ఉన్నాయన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న క్రైస్తవ వ్యతిరేక హింసకు అక్కడి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ అధికారులు మద్దతు ఇస్తున్నారని స్వయంగా మిజోరం బీజేపీ ఉపాధ్యక్షుడే తన పదవికి రాజీనామా చేశాడని అన్నారు. బిజెపి కులం, పేరుతో మతం పేరుతో అల్లర్లు సృష్టిస్తుందనడానికి మణిపూర్ సంఘటన ఉదహరణ అని అన్నారు. ఇద్దరు మహిళలను విచక్షణా రహితంగా అర్ధ నగ్నంగా ఊరేగించి వారిపై అత్యాచారం చేసిన ఘటన జరిగి 75 రోజులు గడుస్తున్నా కేంద్ర ప్రభత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని అన్నారు.పార్లమెంట్ లో సైతం మోడీ ఆ ఘటన పై స్పందించక పోవడం సిగ్గు చేటని అన్నారు. వెంటనే మణిపూర్ ఘటనపై విచారణ చేపట్టి మణిపూర్ ముఖ్యమంత్రి ని బర్తరఫ్ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సంజీవ రెడ్డి భవనం నుండి పాత బస్టాండ్ వరకూ ర్యాలీ నిర్వహించి మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, కొంగర జ్యోతిర్మై, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు దామ స్వరూప,జిల్లా ఉపాధ్యక్షురాలు దివ్య, జిల్లా మహిళా సెక్రటరీ భానోత్ వినోద, సెక్రటరీ ఏలూరి రజినీ, కొత్తపల్లి పుష్ప, స్వరూప, లక్ష్మి, రేవతి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఏలూరి రవి,ఎస్టీ సెల్ నగర అధ్యక్షులు శంకర్, సేవాదళ్ జిల్లా నగర అధ్యక్షుడు గౌస్, నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యమే మణిపూర్ ఘటన

### వామపక్ష మహిళా సంఘాల మానవహారం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే మణిపూర్ రాష్ట్రంలో హింసాత్మక ఘటన లకు కారణమని వామపక్ష మహిళా సంఘాల నేత లు ఆరోపించారు. మూడు నెలలుగా హింసాత్మక ఘటనలు జరుగుతున్నా మోడీ సర్కార్ పట్టించుకో లేదన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో వామపక్ష మహిళా సంఘాల ఆధ్వర్యంలో మానవ హారం నిర్వహించి మణిపూర్ మహిళలకు సంఘీభావాన్ని, చేష్టలుడిగి చూస్తుండిన సర్కార్కు నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల నేతలు మాట్లాడుతూ మహిళలను నగ్నంగా ఊరేగించి, మానభంగం చేసి చంపేయడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో పాసిస్టు విధానాలు పెరిగిపోతున్నాయని వారు ఆరోపించారు. చిన్న రాష్ట్రంలో రెండు జాతుల మధ్య సమస్యకు పరిష్కారం చూపలేని ప్రధాన మంత్రి ఇకనైనా గొప్పలు చెప్పుకోవడం మాని తన వైఫల్యాన్ని బహిరం గంగా ఒప్పుకోవాలన్నారు. సమస్య ఏదైనా మహిళలే సమిధులవుతున్నారని వారు ఆరోపించారు. మణిపూర్ అల్లర్లను తక్షణం నిలుపుదల చేయాలని, మహిళలపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా సమాఖ్య (ఎన్ఎస్ఐడబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి, ఐద్వా నాయకురాలు మాచర్ల భారతి, పివోడబ్ల్యూ నాయకురాలు ఝాన్సీ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాయకులు తాటి నిర్మల, సీతామహాలక్ష్మీ, రాంబాయి, నాగమణి, ఐద్వా నాయకులు బుగ్గవీటి సరళ, బండి పద్మ, పీవోడబ్ల్యూ నాయకులు ఆవుల మంగతాయి తదితరులు పాల్గొన్నారు.

# ద న్యూ హౌస్ బిల్డింగ్ సొసైటీకి సభ్యత్వాల వెల్లువ



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నగరంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో గురువారం ద న్యూ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్, అధ్యక్షతన జరిగిన ఐసీడీఎస్ ఫోరమ్, సర్వ సభ్య సమావేశంలో ఆ శాఖ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో సభ్యత్వాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అఫ్జల్ హసన్ మాట్లాడుతూ.. ఐసీడీఎస్ ఫోరం నుంచి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో సభ్యత్వాలు పొందినట్లు తెలిపారు. టీఎన్జీవో యూనియన్ ఉద్యోగుల సొంతింటి కలను నెరవేర్చేవరకు అండగా ఉంటోందన్నారు. ఉద్యోగుల సమిష్టి కృషితోనే ఇండ్లస్థలాల సాధన సాధ్యమైదన్నారు. ఉద్యోగుల పక్షాన నిలబడి,సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.ఉద్యోగులు అదే నమ్మకంతో ఇంత పెద్ద ఎత్తున సభ్యత్వాలు పొందడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను,రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు,హెూసింగ్ సొసైటీ చీఫ్ ప్రమోటర్ నీరు కొండ చంద్రశేఖర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీరనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. మజీద్, ,కోశాధికారి భాగం పవన్ ,టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా,సెక్రెటరీ కట్టా నవీన్ ,హాస్టల్ ఫోరమ్ ,వెంక టరెడ్డి ,నేలకొండపల్లి యూనిట్ అధ్యక్షులు లవన్ ,కల్లూరు యూనిట్ కార్యదర్శి సవర్జన్ పాల్, మహిళా విభాగం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శాబాసు జ్యోతి,ఇ.స్వప్న,వైరా యూనిట్ అధ్యక్షురాలు స్వప్న, మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు బుద్ధా రామకృష్ణ, వై.శ్రీనివాసరావు, పురుషోత్తం రెడ్డి, హాస్పిటల్ ఫోరమ్ ఫిరంగి శ్రీను పాల్గొన్నారు.





కోదాడ నుండి వనం నాగయ్య,
కెరటం న్యూస్ ప్రత్యేక ప్రతినిధి

**రాబోవు శాసనసభ** ఎన్నికల్లో కోదాడ అసెంబ్లీ సెగ్మెంట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఓ యువ కెరటం బరిలో దిగనున్నారా..? పారిశ్రామిక వేత్తగా, అజాతశత్రువుగా, సేవాతత్పరుడిగా, అందరివాడిలా గుర్తింపు పొందిన ఆయన జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అండదండలతో, ఎమ్మెల్యే గాదరి కిషోర్ సహకారంతో క్రియాశీల రాజకీయాల్లో అడుగుపెట్టబోతున్నారా..? ఇప్పటికే ఆయన పేరు సీఎం కేసీఆర్, యువనేత కేటీఆర్ పరిశీలనలో ఉందా..? తన సతీమణి, సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దీపిక మచ్చులేని సుపరిపాలనతో పాటు స్వయంగా బీఆర్ఎస్‌లో ఆయనకున్న ఛరిస్మా ఈ సారి అసెంబ్లీలో అడుగుపెట్టేలా అవకాశం కలిసి వస్తుందా..? ఈ ప్రశ్నలన్నీ వింటుంటే దాదాపు నిజమనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రధాన మీడియా స్రవంతిలో ఆ యువ పారిశ్రామిక వేత్త పేరు పదేపదే వినిపిస్తుండటం, సామాజిక వర్గంగా చూసినా, ఆర్థిక, రాజకీయ పరంగా చూసినా కూడా ఆయనవైపే అందరి వేళ్లూ చూపిస్తున్నాయి. ఇంతకూ ఎవరా యువ పారిశ్రామిక వేత్త, ఏంటీ ఆయన ప్రస్థానం అని తెలుసుకోవాలంటే ఒక్కసారి ఈ కథనం చదవాల్సిందే...




# తూర్పున వెలసిన సింధూరం

## కోదాడ బరిలో గుజ్జ యుగంధర్ రావు?

## అందరి వాడూ.. అజాత శత్రువుగా గుర్తింపు

- మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌తో సన్నిహిత సంబంధాలు
- యువ పారిశ్రామిక వేత్తగా జిల్లాకు సుపరిచితం
- సతీమణి దీపిక సూర్యాపేట జెడ్పీ చైర్‌పర్సన్‌గా సుపరిపాలన
- సీఎం కేసీఆర్, కేటీఆర్ పరిశీలనలో యుగంధర్ పేరు?
- అవకాశం వస్తే బీఆర్ఎస్ సైనికునిగా సేవచేస్తానంటున్న యువ పారిశ్రామిక వేత్త



### ఇంతకూ ఎవరీ గుజ్జ యుగందర్ రావు?

**సూర్యాపేట జిల్లా తుంగతుర్తి** మండలం తూర్పుగూడెం గ్రామానికి చెందిన దివంగత రిట్కైర్డ్ ఉపాధ్యాయుడు గుజ్జ రాజేశ్వ రరావు, పూలమ్మ దంపతుల రత్నాల్లాంటి ముగ్గురు సంతానంలో మొదటి సంతానమే యుగందర్‌రావు. ఆయన తరువాత ఇద్దరు చెల్లెమ్మలు స్వర్ణలత, శ్రీలత. తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు కావడంతో చిన్ననాటి నుండే ముగ్గురు పిల్లలూ కూడా ఎంతో క్రమశిక్షణగా పెరిగారు. చదువుల్లో ముగ్గురూ రాణించారు. ఇక యుగందర్‌రావు విషయానికి వస్తే అగ్రికల్చర్ బీఎస్సీ, ఎంబీఏ అత్యుత్తమ ర్యాంకులతో పూర్తిచేసిన తరువాత. వివిధ మల్టీ నేషనల్ కంపెనీల్లో వ్యవసాయ అనుబంధ కంపెనీల్లో ఉద్యోగం చేశాడు. చదువుల్లో మాదిరే వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న









సందర్భంలో యుగందర్‌రావు తన క్రమశిక్షణతో అనుకున్న లక్ష్యాలను పూర్తిచేసి కంపెనీల ప్రశంసలు అందుకున్నారు. అనతికాలంలోనే అనేక అవార్డులు, ప్రమోషన్లు అందుకున్నారు. దీంతో కంపెనీల నిర్వహణ గురించి పూర్తిగా పట్టుసాదించిన తరువాత తన ఇద్దరు స్నేహితుల సహకారంతో తానే స్వయంగా ఓ కంపెనీ స్థాపించారు. ఇక అంతే పట్టుదలతో తన కంపెనీ భవిష్యత్తుకోసం అహర్నిశలు కష్టపడి దినదిన ప్రవర్ధమానమై వెలుగొందునట్టు కంపెనీ స్థాపించిన అనతి కాలంలోనే రాష్ట్రంలోనే ప్రముఖ కంపెనీల సరసన చేర్చారు. దీంతో గుజ్జ యుగందర్‌రావు పేరు రాష్ట్రం మొత్తం తెలిసిపోయింది. సుమారు ఐదు వందల మందికి ప్రత్యక్షంగా 1500 నుండి 2వేల మంది ఉద్యోగులకు పరోక్షంగా మరికొంత మందికి ఉపాధి కల్పించి వారి కుటుంబాలకు పెద్ద దిక్కయ్యాడు. ఇదే క్రమంలో వారి కంపెనీ ఉత్పత్తులు కొనుగోలు చేసే వేలాది మంది రైతులకు ఆత్మీయుడిగా మారిపోయాడు. ప్రస్తుతం సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రిజిల్లా, నల్లగొండ జిల్లాల్లో గుజ్జ యుగందర్‌రావు పేరు తెలియని వారు చాలా తక్కువ అంటే అతిశయోక్తి కాదు.

## రాజకీయాల్లో ఆయనో సంచలనం..

**తను మొదటి నుండీ** బీఆర్ఎస్‌కు సానుభూతిపరునిగా కొనసాగుతూ ఉండగా 2018-19లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అనూహ్యంగా తన సతీమణి గుజ్జ దీపికకు జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ అండదండలతో తుంగతుర్తి జడ్పీటీసీగా పోటీచేసే అవకాశం వచ్చింది. కానీ పోటీలో ఈ స్థానంలో ఎప్పటినుండో రాజకీయాలను నెరుపుతున్న కాంగ్రెస్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ఇద్దరు ఉద్దండులను ఎదుర్కొని తన సతీమణిని గెలిపించుకోవాల్సిన గడ్డు పరిస్థితులు ఎదురయ్యాయి. అయినా యుగందర్‌రావు ఏమాత్రం వెనకడుగు వేయకుండా పట్టుదలతో మంత్రి అండతో ముందడుగు వేస్తూ జడ్పీటీసీ ఎన్నికల్లో తన భార్య దీపికను భారీ మెజారిటీతో గెలిపింపించుకుని బీఆర్ఎస్ అధిష్టానం ఇచ్చిన అవకాశాన్ని సధ్వినియోగం చేసుకున్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎన్నికల్లో గెలిచి తను సాధించాలనుకున్న లక్ష్యాన్ని ముద్దాడాడు.

అనంతరం మంత్రి సహకారంతో ఏకంగా జడ్పీ ఛైర్‌పర్సన్ గా తన సతీమణికి అవకాశం ఇప్పించి సంచలనం సృష్టించాడు. దీంతో యుగందర్‌రావు, దీపికల రాజకీయ చతురత ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మార్మోగిపోయింది. ఇక అంతే రాజకీయాల్లో అంది వచ్చిన అవకాశాలను సధ్వినియోగం చేసుకుని ఒక్కో మెట్టూ ఎక్కుతూ మచ్చలేని సుపరిపాలన అందిస్తూ దీపిక రాజకీయాల్లో జడ్పీ ఛైర్‌పర్సన్ పదవికి వన్నె తెచ్చారు. మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్ అప్పగించిన పనిని సమర్ధవంతంగా నిర్వహిస్తూ వారి అడుగు జాడల్లో ముందడుగు వేస్తున్నారు. గతంలో సూర్యాపేట జిల్లాలో తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్‌గా పనిచేసిన అనుభవం కూడా ఉంది.





















## యువ పారిశ్రామిక వేత్తగా రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు..

**గుజ్జ యుగందర్‌రావు** క్రమశిక్షణ కలిగిన బీఆర్ఎస్ నాయకునిగా ఉంటూ తన పరిధిలోని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, తన సతీమణి దీపికను రాజకీయాల్లో రాణించేలా కృషిచేస్తూనే మరో వైపు తన సొంత కంపెనీని ప్రగతి పథంలో నడిపించేలా అన్నింటా తాన్కె కష్టపడుతున్నారు. ఈ క్రమంలోనే యువ పారిశ్రామిక వేత్తగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఫలితంగా మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్ ద్వారా బీఆర్ఎస్ అధిష్టానం వద్దకు యుగందర్‌రావు ప్రొఫైల్ చేరినట్టు తెలుస్తోంది. సీఎం కేసీఆర్ సామాజిక వర్గానికే చెందిన వాడు కావడంతో పాటు క్రమశిక్షణ కలిగిన బీఆర్ఎస్ సైనికుడిగా పేరుండటంతో ఈ సారి కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం దాదాపు ఖరారైనట్టేనని ప్రధాన మీడియాలో ఆసక్తికర కథనాలు వెలువడుతున్నాయి. ఇక ఆయన నిర్వహించే సేవా కార్యక్రమాలను ఒక సారి నెమరు వేసుకుంటే కోవిడ్ సమయంలో ప్రపంచమంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కు మంటూ కాలం గడుపుతున్న వేళ యుగందర్‌రావు తన సేవాభావంతో వేలాది మందికి అండగా నిలిచారు. తన సొంత డబ్బులు సీఎం కేసీఆర్ సహాయ నిధికి ఏకంగా రూ.10లక్షల విరాళం చెక్కుద్వారా అందించి సమాజ సేవలో ముందడుగు వేశారు. తాను బతికిందే బతుకు కాదనీ, ఎదుటి వారి కష్టాలను పంచుకున్నప్పుడే అసల్కైన మజా ఉంటుందని యుగందర్‌రావు అంటుంటారు. ఈ క్రమంలోనే కోవిడ్ సమయంలో సూర్యాపేట జిల్లాలో అనేక మందికి లక్షలాది రూపాయల విలువచేసే నిత్యావసర వస్తువులు, మాస్కులు, శానిట్కెజర్లు, అందజేశారు. కోవిడ్ కష్టకాలంలో ప్రపంచంలోని వ్యాపార సంస్థలన్నీ తీవ్రంగా నష్టాలపాల్కె తన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగిస్తే యుగందర్‌రావు మాత్రం తన సంస్థలో పనిచేస్తున్న సుమారు రెండు వేల మందికి ఒక్క రూపాయి తగ్గకుండా పూర్తి వేతనం అందించి ఒక్కరంటే ఒక్కరిని కూడా ఉద్యోగంలోంచి తొలగించలేదు. దీంతో ఉద్యోగులకు ఆయనంటే కుటుంబ పెద్ద దిక్కుగా భావిస్తారు. తన సతీమణి దీపిక జడ్పీచ్కెర్‌పర్సన్‌గా అంది వచ్చిన అవకాశాన్ని ఏమాత్రం చేజార్చకుండా పదవిని పవిత్రంగా భావిస్తూ ప్రజాసేవలో కీర్తి గడిరచారు. జడ్పీ నిధులతో జిల్లా వ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టి బీఆర్ఎస్ ప్రభుత్వానికి నిఖార్సయిన ప్రతినిధిగా పేరు తెచ్చుకున్నారు.

## కేసీఆర్ పాలనపై అభిమానంతో వెండి తెరకు పరిచయం..

**సీఎం కేసీఆర్, యువనేత** కేటీఆర్ అంటే ఎంతో అభిమానించే యుగందర్‌రావు వారి పరిపాలనకు ముగ్దుడ్కె ఏకంగా ఒక సినిమానే నిర్మించారు. 'బందూక్' పేరుతో తెలంగాణ సాధన, తరువాత జరిగిన అభివృద్ధి, కేసీఆర్ ఉద్యమ నేపథ్యం, ఉద్యమ నాయకునిగా కేసీఆర్ శాంతియుతంగా స్వరాష్ట్రాన్ని సాధించిన తీరును ఉటంకిస్తూ ఈ చిత్రాన్ని నిర్మించి తానే హీరోగా నటించారు. దీంతో తెలంగాణలో యుగందర్‌రావు మరో కొత్త కోణంలో కనిపించారు. నల్లగొండ ఉమ్మడి జిల్లాలోని అందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిదులతో సత్సంబంధాలున్న వ్యక్తిగా యుగందర్‌రావుకు మంచి పేరుంది.

## కోదాడ అసెంబ్లీ ఆశావహుల్లో మొదటి పేరు యుగందర్‌రావు..?

**అతి త్వరలో రాష్ట్ర** అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికల్లో కోదాడ అసెంబ్లీ సెగ్మెంట్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా గుజ్జ యుగందర్‌రావు పేరును బీఆర్ఎస్ అధిష్టానం పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే సూర్యాపేట జిల్లాలో వ్యవసాయ మార్కెట్ వైస్ చ్కెర్‌మన్‌గా చేసిన యుగందర్‌రావు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అన్నింటా కలిసొస్చే అంశంలో యుగందర్ రావు పేరు ముందు వరుసలో ఉందన్న ప్రచారం జరుగుతోంది. కోదాడలో బీఆర్ఎస్ నుండి టిక్కెట్ ఆశిస్తున్న వారిలో గుజ్జ యుగందర్‌రావు, తరువాత శశిదర్ రెడ్డి, జలగం సుధీర్ ఆశావహుల జాబితాలో ఉన్నట్టు తెలుస్తోంది. అధిష్టానంతో ఉన్న పరిచయాలు, మంత్రి జగదీష్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌లో ఉన్న సత్సంబంధాలు యుగందర్‌రావుకు అవకాశం కల్పించేలా ఉన్నాయన్న టాక్ వినిపిస్తోంది. తనకు బీఆర్ఎస్ అవకాశం కల్పిస్తే ఒక సైనికునిగా పనిచేసి పార్టీ ఆలోచనలకు అనుగుణంగా శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని యుగందర్‌రావు దీమా వ్యక్తం చేస్తున్నారు. కోదాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలతో ప్రత్యక్ష సంబంధాలున్న వ్యక్తిగా ఈ స్థానంలో మూడు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన వేనేపల్లి చందర్‌రావు తోడ్పాటు కూడా ఉండటంతో పాటు ఇక్కడ బీఆర్ఎస్‌లో నెలకొన్న గ్రూపు రాజకీయాలు ఇక్కడ కొత్త ఆశావహుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి.

